GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 225 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 09-02-2025 | పేజీలు : 3



## స్ట్రీట్ లైట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 8, మేడ్చల్ :**

మేడ్చల్ నియోజకవర్గం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ లో 8వ డివిజన్ మాజీ కార్పొరేటర్ లేతకుల మాదవి రఘుపతి రెడ్డి స్వంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ స్ట్రీట్ లైట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో పిర్జాది గూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు హరి శంకర్, మహేష్, బోడుప్పల్ మున్సిపల్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కమల వికాసం

## ఆప్‌ను ఊడ్చేసిన బీజేపీ

- 27ఏళ్ల తర్వాత ఢిల్లీ గద్దె పైకి కాషాయం
- అభివృద్ధికి నాది గ్యారెంటీ : మోదీ

**టీ మీడియా ఫిబ్రవరి 8, ఢిల్లీ :**

దిల్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ- బీజేపీ ఘన విజయం సాధించింది. వరుసగా మూడుసార్లు గెలిచిన ఆప్‌ను గద్దె దించి 27 ఏళ్ల తర్వాత దిల్లీ కోటపై ఎగిరిన కాషాయజెండా ఎగురవేసింది. 70 అసెంబ్లీ నియోజ కవర్గాలున్న దిల్లీలో ప్రభుత్వ ఏర్పాటు చేయడానికి కావాల్సిన మ్యాజిక్ ఫిగర్‌ను సునాయాసంగా దాటింది. మొత్తం 48 సీట్లను సాధించింది.బీజేపీ దెబ్బకు ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా ఆ పార్టీ అగ్రనేతలు ఓటమి పాలయ్యారు. ఆప్ కంచుకోటలను బీజేపీ అభ్యర్థులు బద్దలుకొట్టారు. గత ఎన్నికల్లో 62 సీట్లు గెలిచిన ఆప్? ఈసారి ప్రభావం చూపలేకపోయింది. 22 స్థానాలను గెలుచుకుంది. కాంగ్రెస్ ఈసారీ ఖాతా తెరవలేదు.భివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సుదీర్ఘ కాలం పాటు దేశ రాజధానిలో అధికారం లేకుండా ఉన్న బీజేపీ ఈ సారి ఎలాగైనా గెలవా ల్సిందే నని పక్కా ప్రణాళిక రూపొందించుకుంది. ఏ ఒక్క అవకాశాన్నీ వదులు కోలే దు. అభ్యర్థుల ఎంపిక దగ్గర నుంచి ప్రచార వ్యూహాల వరకు బీజేపీ అధిష్ఠానం



పక్కాగా పర్యవేక్షించింది. కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ సాహిబ్ సింగ్ అభ్యర్థి త్వం కూడా బీజేపీ ఆచితూచిప్రకటించింది. లిక్కర్ స్కామ్, గాలి కాలుష్యం, వరదలు, యమునా నది కాలుష్యం అంశాలపై ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేసింది. అవినీతి వ్యతిరేక పునాదులపై నిర్మితమైన ఆప్‌పై అవినీతి ఆరోపణలను ప్రజలల్లోకి బలంగా తీసుకెళ్ల డంలో బీజేపీ పెద్దల వ్యూహాలు ఫలించాయి. బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు సంస్థగ తంగా పక్క ప్రణాళిక రూపొందించుకుంది బీజేపీ. అగ్రనేతలను ఇంఛార్జులుగా నియమించింది. దిల్లీ ప్రజలు క్షేత్ర స్థాయిలో అనుభవిస్తున్న సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసింది. స్థానిక సంక్షేమ సంఘాల స్థాయిల్లో వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా సమస్యలకు ప్రజలకు అవగాహన కల్పించింది.

### అభివృద్ధికి నాది గ్యారెంటీ: మోదీ

ఆమ్ఆద్మీ పార్టీ షార్ట్‌కట్ రాజకీయాలకు దిల్లీ ఓటర్లు షార్ట్ సర్క్యూట్ ఇచ్చారని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. పదేళ్ల కష్టాలు, సమస్యల నుంచి దిల్లీకి విముక్తి లభించిందన్నారు. దిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా బీజేపీ శ్రేణులు ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మోదీని గజమాలతో సత్కరించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేసించిన ప్రధాని మోదీ ప్రసంగించారు.మెట్రో పనులు ముందుకెళ్లకుండా ఆప్ నేతలు అడ్డుకున్నారు.

ఆయుష్మాన్ భారత్ లాభం దిల్లీ ప్రజలకు దక్కకుండా చేశారు. దిల్లీలో అభివృద్ధికి ఎవరు అడ్డు పడుతున్నారో ప్రజలు గ్రహించారు. అన్నీ ఆలోచించే డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకున్నారు. ఎన్?డీఏ పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చు. మన పనితీరు చూసే అనేక రాష్ట్రాల్లో మళ్లీ మనకే అధికారం కట్టబెట్టారు. హరియాణాలో సుపరిపాలనకు నాంది పలికాం. మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలా అండగా ఉన్నాం. ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారు.

సుపరిపాలన ఫలాలు పేదలు, మధ్యతరగతి ప్రజలకు దక్కాయి. దిల్లీ మెట్రోను మొట్టమొదట మేమే ప్రారంభించాం. అనేక నగరాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నాం. దిల్లీని వాయుకాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పీడిస్తున్నాయి. దిల్లీని సరికొత్త ఆధునిక నగరంగా మారుస్తాం అని మోదీ హామీ ఇచ్చారు.

## అప్పుడు సంచలనం...ఇప్పుడు ఘోర పరాజయం

- ఆప్ ఓటమికి 10 కారణాలు

**టి మీడియా, ఫిబ్రవరి 8, ఢిల్లీ :**





అవినీతి నిర్మూలనే ప్రచారాంశంగా దూసుకొచ్చిన ఆప్ గత మూడు ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. విద్య, వైద్యం, సంక్షేమంతో ప్రజలకు బాగా చేరువైంది. అయినప్పటికీ తాజాగా జరిగిన దిల్లీ శాసనసభ ఎన్నికల్లో చతికిలపడింది. బీజేపీకి అధికారాన్ని అప్పజెప్పింది. అసలెందుకు ఆప్ ఎన్నికల్లో ఓడిపోయింది? అవినీతి ఆరోపణలే కొంపముంచాయా? వ్యూహాల్లో వెనుకపడిందా? ఆప్ ఓటమికి గల ప్రధాన కారణాలు ఏంటో తెలుసుకుందాం.

**అవినీతి ఆరోపణలు**

అవినీతి వ్యతిరేక పునాదులపై పుట్టింది ఆమ్ ఆద్మీ పార్టీ. ఇప్పుడు అవినీతి ఆరోపణల ఊబిలో కూరుకుపోయింది. దీంతో ఆ పార్టీ ప్రతిష్ఠ మరింత మసకబారింది! కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా లాంటి అగ్రనేతలు జైలుకు వెళ్లి రావడం కూడా ప్రతికూలంగా మారింది. అలాగే దిల్లీ సీఎం అధికారిక నివాసం నిర్మాణంలో అవినీతి, లిక్కర్ స్కామ్ అభియోగాలు ఆప్ ప్రతిష్ఠను మసకబార్చాయి. ఈ అవినీతి ఆరోపణలు కూడా ఆప్ ఓటమికి ఓ కారణం అయ్యాయి.

**యుమునా నది కాలుష్యం**

దిల్లీలో చాలా మంది ఓటర్లు కలుషిత నీరు, దారుణమైన రోడ్ల పట్ల అసంతృప్తిగా ఉన్నారు. ముఖ్యంగా యమునా నదిలో కాలుష్యం ఈసారి ఎన్నికల ప్రచారంలో ప్రధాన అంశంగా మారింది. దీనిపైనే అధికార పక్షాన్ని విపక్షాలు నిలదీశాయి. తీవ్ర ఆరోపణలు చేశాయి. అలాగే దిల్లీలో వరదలను అరికట్టడంలో ఆప్ సర్కార్ విఫలమైందని ఆరోపణలు వచ్చాయి. ఇవన్నీ ఆప్ విజయావకాశాలను తీవ్రంగా దెబ్బతీశాయనే వాదనలు వినిపిస్తున్నాయి.

**పార్టీ వీడిన నేతలు**

కైలాశ్ గహ్లోత్ సహా పలువురు ఆప్ అగ్రనేతలు ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. దీంతో ఆయా స్థానాల్లో బీజేపీకి విజయావకాశాలు మరింత పెరిగాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**అభ్యర్థుల స్థానచలనం**

పాత నేతలకు అసెంబ్లీ టికెట్ల కేటాయింపు ఆప్?నకు తలనొప్పిగా మారింది. పాత నేతల్లో చాలామంది ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. అలాంటి స్థానాల్లో బీజేపీకి అనుకూలంగా మారింది. కొంతమంది కీలక నేతలకు కేజ్రీవాల్ అసెంబ్లీ స్థానాలను మార్చారు. దీనివల్ల ఆయా అసెంబ్లీ స్థానాల్లో పార్టీ క్యాడర్ కొంత అయోమయానికి గురైంది.

**అభివృద్ధి**

దిల్లీలో ఉచితాలు తప్ప అభివృద్ధి శూన్యమని విపక్షాలు ఆరోపించాయి. అందుకే నరేంద్ర మోదీ హయాంలోని డబుల్ ఇంజిన్ సర్కార్ కే ఓటేయాలని బీజేపీ పిలుపునిచ్చింది. ఈ నినాదాన్ని విశ్వసించిన ప్రజలు బీజేపీ వైపు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. కేజ్రీవాల్ దిల్లీ మోడల్?తో ఓటర్లను ఆకర్షించినప్పటికీ, అది ఆశించిన మేర ఫలితాలనివ్వలేదని అర్థం అవుతోంది.

**ఫలించని దిల్లీ విద్యా విధానం!**

దిల్లీ విద్యా విధానం, మొహల్లా క్లినిక్?లపై విపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. 'దిల్లీ పాఠశాలల్లో 9వ తరగతి దాటి చదివేందుకు అందరు విద్యార్థులను ఆప్ అనుమతించడం లేదని విన్నాను. కేవలం పాస్

మిగతా 3లో..

## బీజేపీ విజయం చరిత్రాత్మకం

- ఏపీ సీఎం చంద్రబాబు

**టీ మీడియా ఫిబ్రవరి 8, అమరావతి:**



కొందరు నాయకుల సంక్షేమం ముసుగులో రాజకీయ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు ఏపీ సీఎం చంద్రబాబు ఏపీ, ఢిల్లీకి ఈ అంశంలో పలు పోలికలు ఉన్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో బీజేపీ విజయం చరిత్రాత్మకం అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కేజ్రీవాల్ హయాంలోని ఢిల్లీ మోడల్ ఒక ఫెయిల్యూర్ మోడల్‌గా అభివర్ణించారు చంద్రబాబు. మౌలిక వసతుల గురించి పట్టించుకోకుండా ఢిల్లీని చెత్త నగరంగా మార్చేశారన్నారు. ఏపీలోని లిక్కర్ కుంభకోణం ముందు ఢిల్లీ లిక్కర్ స్కామ్ చాలా చిన్నదని అన్నారు చంద్రబాబు. వైసీపీ హయాంలో నాణ్యమైన లిక్కర్ సరఫరా చేయకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ప్యాలెస్‌ల విషయంలోనూ ఏపీ, ఢిల్లీకి పోలికలు ఉన్నాయన్నారు చంద్రబాబు. రుషికొండలో ప్యాలెస్ కట్టుకున్నా.. ఢిల్లీలో శీష్ మహల్ కట్టుకున్నా.. వాటిలోకి అడుగుపెట్టలేకపోయారన్నారు. ఢిల్లీలో ఎన్డీఏ విజయం చరిత్రాత్మకమన్న సీఎం చంద్రబాబు.. వాయు కాలుష్యంతో పాటు.. రాజకీయ కాలుష్యంతో ఢిల్లీ వాతావరణం చెడిపోయిందన్నారు. చాలా మంది ఇతర నగరాలకు వెళ్లిపోయారు.. మోదీపై నమ్మకంతోనే బీజేపీని గెలిపించారన్నారు. కొందరు సంక్షేమం పేరుతో అవినీతి చేశారని.. ఏపీకి ఢిల్లీకి చాలా పోలికలు ఉన్నాయని.. బటన్ నొక్కే మోడల్ ఢిల్లీలోనూ విఫలమయ్యారని చంద్రబాబు పేర్కొన్నారు. దేశ ప్రజలందరూ ప్రధాని మోదీ నాయకత్వాన్ని ఆమోదించారని.. తాజాగా ఢిల్లీ ప్రజలు కూడా మోదీ నాయకత్వాన్ని బలపరిచారని చంద్రబాబు చెప్పారు.

**ఎమ్మెల్యేకి సరిపోయే ఓట్లు వస్తే ఎమ్మెల్యేనే..**

మోదీ మోడల్ బాగుంది కాబట్టే గుజరాత్‌లో ఐదుసార్లు గెలిచారని.. అలా సుస్థిరత అభివృద్ధికి ఏ నాయకుడైనా ప్రయత్నించాలని చంద్రబాబు చెప్పారు. అలాకాకుండా 2.O అని మాట్లాడితే అదొక మానసిక హింస అవుతుందన్నారు. మళ్లీ వాళ్లొస్తారనే మానసిక వేదన ప్రజలకు ఉండకూడదంటూ చంద్రబాబు పేర్కొన్నారు. ఎమ్మెల్యేకి సరిపోయే ఓట్లు వస్తే ఎమ్మెల్యేనే.. ప్రతిపక్షహోదా కావాలంటే 10% సీట్లు దక్కాల్సిందే అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

## ఆ బండ్లు మనవాళ్లవే - వదిలేయండి

- నేతల కనుసన్నల్లో మట్టి దందా
- కంటి చూపు కూడా వేయని అధికారులు

**టి మీడియా, ఫిబ్రవరి 8,మహబూబ్‌నగర్:**



ప్రకృతి వనరులకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదు, వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తామని చెప్పే అధికారుల మాటలు, హెచ్చరికలు కార్యరూపం దాల్చకపోవడంతో మహబూబ్?నగర్? జిల్లాలో యథేచ్ఛగా సహజ వనరుల ధ్వంసం జరుగుతోంది. ఎక్కడ మట్టి దొరికితే అక్కడ గద్దల్లా వాలి నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతున్నారు. వాహనాలు పట్టుబడితే అవి మనవాళ్లవే వదిలేయండని బడా నేతలు హెచ్చరిస్తున్నారని జిల్లా కోడై కూస్తోంది.జిల్లాలో ఇద్దరు బడా నేతలు మట్టి దందాను కొనసాగిస్తున్న వారికి గాడ్ ?ఫాదర్లుగా అభయ హస్తం అందిస్తున్నారు. జిల్లాను రెండు ప్రాంతాలుగా విడదీసి, ఏ ప్రాంతం వారు ఆ ప్రాంతంలో దందా కొనసాగిస్తుండటంతో వీరిపై ఫిర్యాదు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు.గట్టు మండలానికి చెందిన ఓ నాయకుడి కుమారుడు చిన్నోనిపల్లి రిజర్వాయర్? నుంచి మట్టిని తరలిస్తున్నారని చర్చ జరుగుతోంది.గద్వాల మండలం నాయకుని కుటుంబ సభ్యులు, మల్దకల్ మండలానికి చెందిన యువ నాయకుడు మట్టి దందాను చేస్తున్న వారిలో కీలకంగా ఉన్నారని సమాచారం. వీరంతా బడా నేతల ముఖ్య అనుచరులుగా గుర్తింపు ఉండటంతో అధికారులు చర్యలు తీసుకోడానికి వెనకాడుతున్నారు. వారం కిందట ఇటిక్యాల మండలంలో మట్టి తవ్వకాలు జరుపుతున్న

3లో..



## ఎండాకాలం రాక ముందు కరెంటు మంట

- తెలంగాణలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్
- వరుసగా రెండోరోజూ 15,856 మెగావాట్ల డిమాండ్

**టి మీడియా, ఫిబ్రవరి 8,హైదరాబాద్ బ్యూరో:**

రాష్ట్రంలో రోజువారీ విద్యుత్ డిమాండు ఆకాశాన్ని అంటుతోంది. గతేడాది మార్చి 8న అత్యధిక గరిష్ఠ డిమాండు 15,623 మెగావాట్లు ఉండగా, ఈ ఏడాది గత రెండు రోజుల్లో కొత్త రికార్డులు నమోదయ్యాయి. ఈ నెల 6వ తేదీన 15,752 మెగావాట్ల డిమాండ్ నమోదవడంతో రాష్ట్ర చరిత్రలోనే నూతన రికార్డుగా డిస్కంలు వెల్లడించాయి. కానీ, 24 గంటల వ్యవధిలోనే కరెంటు వినియోగం అనూహ్యంగా పెరగడంతో శుక్రవారం అత్యధికంగా 15,856 మెగావాట్ల డిమాండుతో సరికొత్త రికార్డు నమోదైనట్లు దక్షిణ డిస్కం సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ఈటీవీ భారత్?కు తెలిపారు.2024 ఫిబ్రవరి 7తో పోలిస్తే ఈ ఏడాది (శుక్రవారం) 11.07% అదనంగా నమోదైందని చెప్పారు. ప్రతి ఏడాది యాసంగి పంటల సాగుకు విద్యుత్ అవసరం పెరిగి, మార్చిలో రోజువారీ డిమాండు అధికంగా నమోదవడం ఆనవాయితీ. ఈ ఏడాది అప్పుడే ఎండల వేడితో ఇళ్లు,

3లో..

## మూడోసారి ఖాతా తెరవని కాంగ్రెస్

- అప్పుడు అలా, ఇప్పుడు ఇలా హ్యాట్రిక్స్

**టీ మీడియా ఫిబ్రవరి 8, ఢిల్లీ బ్యూరో :**



ఘనమైన రాజకీయ చరిత్ర కలిగిన కాంగ్రెస్? పార్టీ దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవం మూటగట్టుకుంది. హస్తినలో చక్రం తిప్పిన హస్తం పార్టీ ఇప్పుడు చతికిలపడింది. ముచ్చటగా మూడోసారి ఖాతా తెరవలేకపోయింది. ఒకప్పుడు హ్యాట్రిక్? విజయాలు అందుకున్న కాంగ్రెస్ ఇంతలా దిగజారిపోవడానికి కారణాలేంటి?హస్తం పార్టీ ముచ్చటగా మూడోసారి ఖాతా కూడా తెరవలేక చతికిలపడింది. ఫలితంగా దిల్లీలో ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది.

**అప్పుడు విజయాల్లో హ్యాట్రిక్**

దిల్లీ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత తొలిసారి బీజేపీ విజయం సాధించగా, 1998లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ మొదటిసారి అధికారాన్ని కైవసం చేసుకుంది. ఆనాటి నుంచి జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయబావుట ఎగురవేస్తూ వచ్చింది. ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ నాయకత్వంలో హస్తం పార్టీ హస్తినలో తిరుగులేని శక్తిగా ఎదిగింది. 2003, 2008 ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది.ఆనాడు కేంద్రంలో యూపీఏ అధికారంలో ఉండడం వల్ల దిల్లీ రాష్ట్ర రాజకీయాలను హస్తం శ్రేణులు శాసించే స్థాయికి ఎదిగారు. ఇదంతా దేశ రాజధానిలో ఒకప్పటి కాంగ్రెస్? పార్టీ వైభవం. అనంతరం దేశ రాజకీయాల్లోకి ఆమ్ఆద్మీ పార్టీ రంగప్రవేశం

2లో..

# ఈ సారైనా ఎన్నికలు జరిగేనా?

- దశాబ్దాలుగా స్థానిక ప్రజల నిరీక్షణ
- 31 ఏళ్లుగా పాలకవర్గం లేని వైనం

**టీ మీడియా ఫిబ్రవరి 8, మందమర్రి:**
బల్దియాకు 31 ఏళ్లుగా పాలకవర్గం లేక నిర్వహణ అస్తవ్యస్తంగా మారిన పరిస్థితి ఏర్పడింది. పంచాయతీలుగా విభజించి ఎన్నికలను నిర్వహించాలని మందమర్రి వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. మందమర్రి పంచాయతీని 1993 అక్టోబరు 21న నోటిఫైడ్ ఏరియాగా ప్రకటించారు. 1995 మే 8న మందమర్రికి గ్రేడ్-3 పురపాలిక(బల్దియా) హోదాను కల్పించారు. ఛైర్మన్ పదవిని రిజర్వేషన్ ఎస్సీ (మహిళ)కు కేటాయిస్తూ ఎన్నికల నిర్వహణకు 1998 మే 21న ఉత్తర్వులను జారీ చేసింది. మందమర్రిలో 1/70 చట్టం అమల్లో ఉన్నందున ఛైర్మన్ పదవిని ఎస్టీలకు కేటాయించాలంటూ మాజీ సర్పంచి మద్ది రాంచందర్ హైకోర్టును ఆశ్రయించడంతో 1998 జూన్ 18న ఎన్నికలను నిలిపివేస్తూ స్టే జారీ చేసింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ చెన్నూరు మాజీ ఎమ్మెల్యే సొత్కు సంజీవరావు భార్య ఆశానిర్మల న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. చివరకు వాది, ప్రతి వాదుల తరఫున కోర్టులో ఎవరు హాజరుకాకపోవడంతో 2005 ఏప్రిల్ 5న ఈ కేసును డిస్మిస్ చేశారు. ఏజెన్సీ ఏరియా పరిధిలో ఉన్న పురపాలిక ఎన్నికలకు సంబంధించిన వివాదం తలెత్తినట్లయితే పార్లమెంట్ జోక్యం చేసుకుని షెడ్యూల్డ్ ఏరియాల విభాగం 9 (ఎ) చట్టం ప్రకారం బిల్లు ఆమోదించాల్సి ఉంది.



పాలకవర్గం లేక నిధులు రాక : ఏజెన్సీ వివాదంతో పాలకవర్గం లేకుండా పోయింది. దీనికి తోడు గిరిజనేతరులు ఇక్కడ క్రయ, విక్రయాలు, నిర్మాణాలు చేపట్టేందుకు వీలు లేదు. దీంతో బల్దియాకు పెద్దగా ఆదాయం సమకూరే పరిస్థితి లేదు. పురపాలికకు నిధుల మంజూరు కూడా పెద్దగా లేకపోవడంతో అభివృద్ధి పనులకు ఇబ్బందిగా మారింది. దీనికితోడు పలు రకాల పన్నుల రూపంలో వచ్చే నిధులు ఒప్పంద కార్మికుల జీతభత్యాలకే సరిపోతున్నాయి. ఉద్ధృతంగా ఉద్యమాలు: గిరిజన చట్టాల ప్రకారం మందమర్రిని వివిధ పంచాయతీలుగా విభజించి ఎన్నికలు జరిపించాలని జేఏసీ కమిటీ అధ్యక్షుడు గుడికందుల రమేశ్? ఆధ్వర్యంలో 6 నెలల క్రితం ఉద్యమాన్ని చేపట్టి హైకోర్టును ఆశ్రయించారు. మందమర్రి పుర ఎన్నికలే లక్ష్యంగా నెలరోజుల క్రితం అన్ని కుల, రాజకీయ, ప్రజా సంఘాలను కలుపుకొని కన్వీనర్ అందుగుల శ్రీనివాస్ సారథ్యంలో ఎన్నికల సాధన కమిటీని ఏర్పాటు చేశారు.

# అడవిలో భర్త అదృశ్యం

- ఐదుగురు పిల్లలతో తల్లి బతుకుపోరు
- పట్టించుకోని అధికారులు

**టీ మీడియా ,ఫిబ్రవరి 8,ఖమ్మంనాగర్ కర్నూల్:**



కుటుంబాన్ని పోషించే భర్త అటవీ ఉత్పత్తుల కోసం అడవికి వెళ్లి అదృశ్యం అయ్యాడు. ఐదుగురు పిల్లలతో గృహిణి బతుకు పోరాటం చేస్తోంది. మారుమూల అటవీ ప్రాంతంలో ఐదుగురు పిల్లలతో ఒంటరి పోరాటం చేస్తున్న మహిళకు చేదోడువాదోడుగా ఉంటున్న అత్త సైతం ఇటీవల మృతి చెందారు. దీంతో ఆ కుటుంబ ఆలనా పాలనా చూసేవారు కరవయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం ఎర్రపెంటకు చెందిన మహిళ హృదయ విదారక దీన గాథ ఇది. ఆ కుటుంబాన్ని పట్టించుకోవాల్సిన అధికారులు స్పందించడం లేదు. పూర్తి వివరాల్లోకి వెళ్తే,ఎర్రపెంట చెంచు గ్రామానికి చెందిన నిమ్మల శంకర్ అటవీ ఉత్పత్తుల సేకరణ కోసం తన స్నేహితుడు కృష్ణతో కలిసి గత సంవత్సరం సెప్టెంబరు 28న ఎర్రపెంట దగ్గరలోని అడవిలోకి వెళ్లారు. రాత్రి కావటంతో ఇద్దరూ కలిసి ఆ అడవిలోనే నిద్రపోయారు. మరుసటి రోజు ఉదయం చూస్తే నిమ్మల శంకర్ పక్కన లేడు. ఈ విషయాన్ని కృష్ణ బాధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. నిమ్మల శంకర్ భార్య లక్ష్మమ్మ పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేసింది. అటవీ అధికారులు, పోలీసులు అడవి మొత్తం గాలించారు. ఎంత గాలించినా శంకర్? ఆచూకీ లభించలేదు. దీంతో అటవీ అధికారులు, పోలీసులు చేతులెత్తేశారు. 4 నెలలు కావొస్తున్నా భర్త ఆచూకీ లభించ లేదని లక్ష్మమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాన్ని పోషించాల్సిన భర్త ఏం అయ్యాడోనని బెంగతో భార్య లక్ష్మమ్మ ఐదుగురు పిల్లలతో జీవనం సాగిస్తోంది. కుటుంబానికి పెద్ద దిక్కు అయిన అత్త నిమ్మల ఈదమ్మ (56) కుమారుడు లేడని తీవ్రంగా మనస్తాపం చెందారు. నిమ్మల ఈదమ్మ కుమారుడి కోసం ఎదురు చూస్తూ నిద్రాహారాలు మాని అనారోగ్యానికి గురై మంచం పట్టింది. ఈ క్రమంలో 13 రోజుల క్రితం ఆమె సైతం మృతి చెందారు. ఈ కుటుంబానికి కనీసం రేషన్ కార్డు కూడా లేదు. తిండికి గడువని స్థితిలో లక్ష్మమ్మ కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇంతవరకు ఆ కుటుంబాన్ని అధికారులు పలుకరించిన పాపాన పోలేదు.

## బిజెపి గెలుపు పై విజయోత్సవ సంబరాలు

**టీ మీడియా, ఫిబ్రవరి 8, వనపర్తి బ్యూరో :**



దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ.నడ్డా సారథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీని మట్టికరిపించి 50 స్థానాలు గెలుపుతో ఢిల్లీలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి బాణసంచా కాలుస్తూ విజయోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి ,ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం, ఓబిసి మోర్చ రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామన్ గౌడ్, ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ, బి కుమారస్వామి, ఏ సీతారాములు, జిల్లా కార్యదర్శి బి రామ్మోహన్, జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపీనాథ్ యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్, నవీన్ చారి మండల అధ్యక్షుడు వెంకటేష్, కుమార్, కృష్ణగౌడ్, సుబ్రహ్మణ్యం, జేబీ వెంకట్, బొడ్డుపల్లి వెంకటేష్, జిపి వెంకటేష్, ఉందేకోటి అంజి, అర్చన, కవిత, ఎద్దుల రాజు , బిస్తీ శివ, వెంకటేష్ నాయక్, విజయ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంపై అవగాహన

**టీ మీడియా ఫిబ్రవరి 08, చిన్నంబావి:**



చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాలలో పెద్ద మారరు, వెల్లటూరు, చిన్నమార్,లలో గ్రామ ప్రజలకు ధ్యానం అంటే శాస మీద ధ్యాస అని ధ్యానం చేస్తే విముక్తి కలుగుతుందని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ధ్యానం సర్వరోగ నివారిణి!ధ్యానం సర్వరోగ నివారిణి అని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి, ద్యాన ప్రచారకర్త మునగాల ప్రవీణ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ గుండె జబ్బులు, బిపి, షుగర్, వ్యాధులను మోకాళ్ళ నొప్పులను ధ్యానం చేసి తగ్గించుకోవచ్చని వారు పేర్కొన్నారు. గ్రామాలలో ప్రజలకు ధ్యానం చేసే పద్ధతి పై శిక్షణ నిచ్చి అవగాహన కల్పించారు. నిత్యజీవితంలో అనేక సమస్యలతో సతమతమవుతూ ఎదుర్కొనే ఒత్తిడి నుంచి ధ్యానం చేసి బయట పడగలుగుతామని అనేక మానసిక రుగ్మతల నుంచి బయటపడతామని అన్నారు. శ్వాస మీద ధ్యాస అనే ధ్యానం చేసి తాము పొందిన అనేక శారీరిక మానసిక లాభాల గురించి ప్రజలకు వివరించారు. ధ్యానం చేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. చిన్నప్పటినుంచి ధ్యానం చేస్తే భవిష్యత్తులో వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు బాలకృష్ణారెడ్డి, తిరుపతయ్య, ప్రవీణ్, కృష్ణ, మదిలేటి, రాజేశ్వరి, శైలజ, వెంకటలక్ష్మి, సుభద్ర, శోబిత, నౌసిక్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో సంబరాలు

**టీ మీడియా ఫిబ్రవరి 8,ఆత్మకూరు :**



ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలలో ఘన విజయం సందర్బంగా ఆత్మకూరు మున్సిపల్ స్వామి వివేకానంద చౌక్ నందు బాణాసంచా కాల్చటం జరిగింది అనంతరం అక్కడి నుంచి గాంది చౌక్ వరకు వూరేగింపుగా వెళ్లి బాణా సంచా కాల్చి స్వీట్ పంచిన కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ , మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్, కొండాపురం రాము, విష్ణు వర్ధన్ రెడ్డి , అనిల్ కుమార్ గౌడ్ ,కే ఆనంద్ , మండ్ల సూరి విజయ్ , మహేందర్ రెడ్డి , లక్ష్మి నారాయణ, వడ్డే నరసింహ, మనోహర్, అశోక్, మైనార్టీ నాయకుడు సమద్ ఆంజనేయులు మున్సిపల్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశం లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 8, మేడ్చల్:**



దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ గ్రాఎం మాజీ సర్పంచ్ షామీర్‌పేట్ నర్సింగ్ రావు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి పూజలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, అంజాద్, రామ్ గోపాల్ రెడ్డి, పి మల్లేష్, ప్రకాష్, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, ఫిబ్రవరి 8, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణానికి చెందిన 23వ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎంట్ల రవిని పరామర్శించిన పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఎంట్ల రవి ఇటీవల అనారోగ్యంకు గురికావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గడ్డం వినోద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్, 15 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘు యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, కార్తీక్, తదితరులు వెళ్లి వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించడం జరిగింది.

# నమ్మకానికి , నాణ్యతకు చిరునామా లలితా జువెల్లరీ

- షోరూం ప్రారంభించిన మంత్రులు తుమ్మల, పొంగులేటి

**టీ మీడియా ,ఫిబ్రవరి 8,ఖమ్మం :**





నమ్మకానికి , నాణ్యతకు చిరునామా... లలితా జువెల్లరీ షోరూమ్ అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు.. శనివారం ఖమ్మంలోని లలితా జువెల్లెరి 60 వ బ్రాంచ్ ప్రారంభోత్సవం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శుభసూచికమని, లలితా జ్యూవెల్లరీ అధినేత కిరణ్ కుమార్ సేవలు ప్రశంసనీయమైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.. 41 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యువెల్లరి అని వారన్నారు..తయారీ ధరకే బంగారం, వజ్రాభరణాలను అందించేందుకు సిద్ధంగా ఉందని, తద్వార ప్రజలు పెద్దమొత్తంలో తమ కష్టార్జితాన్ని ఆదా చేయొచ్చు! అంతేకాదనీ, ప్రారంభోత్సవం సందర్భంగా మార్కెట్లోనే ఇతర షోరూంలలో లభించని సరికొత్త 'బంగారు నగల కొనుగోలు పథకం'ను కూడా అందిస్తోందని వారన్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో విశేష ఆధరణను పొందిన లలితా జ్యువెల్లరి, అని వారన్నారు. అనంతరం లలితా జ్యూవెలరీ షోరూమ్ అధినేత కిరణ్ కుమార్ మాట్లాడుతూ..తమ బ్రాంచులు "వైజాగ్, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం, భీమవరం, కాకినాడ, చిత్తూరు, నెల్లూరు, గూడూరు, సూళ్లూరుపేట, గుంటూరు, శ్రీకాకుళం, గోపాలపట్నం, అనకాపల్లి, గాజువాక, విజయనగరం, తుని, అనంతపురం, కడప, ఒంగోలు, కర్నూలు, నరసారావుపేట,లి అమలాపురం, నిజామాబాద్, వరంగల్, మిర్యాలగూడ, హైదరాబాద్లోని కూకట్పల్లి, సోమాజిగూడ, దిల్సుఖ్నగర్, చందానగర్, సుచిత్రాసర్కిల్ షోరూంలకు ప్రజల నుంచి దక్కిన విశేష ఆధరణను చూసి.. దక్షిణభారతదేశం వ్యాప్తంగా మా సేవలు విస్తృతంలి చేయాలనుకుంటున్నామని అన్నారు .ఖమ్మం, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఎక్కువ స్థాయిలో ప్రజలు మా ఇతర షోరూంలకు వచ్చి నగలు కొనుగోలు చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ ఛైర్మెన్. రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర డిప్యూటి మేయర్ ఫాతిమా జొహారా తదితరులు ప్రసంగించారు.




## దరఖాస్తులను డిజిటలైజేశన్ చేయాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**టీ మీడియా, ఫిబ్రవరి 8, వనపర్తి బ్యూరో :**



ప్రజా పాలన, గ్రామ సభల్లో రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను డిజిటలైజేశన్ చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోనే కాన్ఫరెన్స్ హాల్ నుండి కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులపై అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తో కలిసి ఎంపీడీవోలు, తహసీల్దారులతో వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అతి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీడీవోలు, మునిసిపల్ సిబ్బంది బిజీగా ఉన్నందున ప్రజా పాలన, గ్రామసభల సమయంలో వచ్చిన రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులను తహసిల్దార్లకు సమర్పించవలసిందిగా ఆదేశించారు. తహసిల్దార్లు ఈ దరఖాస్తులను తమ అందుబాటులోకి తీసుకొని ఫిబ్రవరి 12వ తేదీ లోపు డేటా ఎంట్రీ చేసి డిజిటైజ్ చేయించాలని ఆదేశించారు. దరఖాస్తులను డేటా ఎంట్రీ చేసేటప్పుడు జాగ్రత్తగా చేయాలని, బయటకు వెళ్లకూడదని నిర్దేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుడు సంచలనం

(మొదటిపేజీ తరువాయి..)

అవుతారన్న గ్యారంటీ ఉన్నవారిని మాత్రమే పైతరగతులకు పంపిస్తున్నారు' అని ప్రధాని దిల్లీ విద్యా విధానంపై ఆరోపణలు గుప్పించారు. ఇలా ఆప్ చేపట్టిన సంక్షేమ పథకాలపై బీజేపీ విమర్శల దాడి చేసింది. ఇవి ఈ ఎన్నికల్లో బాగా పనిచేసి ఆప్ ఓటమికి కారణమయ్యాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**వాటర్ కనెక్షన్లు**

దిల్లీలోని అన్ని ప్రాంతాలకు పైపుల ద్వారా నీటి కనెక్షన్లు ఇస్తామని గతంలో ఆప్ హామీ ఇచ్చింది. కానీ ఆ హామీని ఇప్పటి వరకు ఆప్ నేరవేర్చలేదని వాదనలు వినిపించాయి. దీంతో ప్రజలు ఆప్‌ను కాదని, బీజేపీకి జైకొట్టినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**కాలుష్యం**

2020 మేనిఫెస్టోలో దిల్లీలో కాలుష్యాన్ని 60శాతం తగ్గిస్తామని ఆప్ వాగ్దానం చేసింది. ఈ హామీని అమలు చేయడంలో ఆప్ విఫలమైందనే ఆరోపణలు ఉన్నాయి. ఇది కూడా ఆప్?ను దెబ్బకొట్టిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

**దిల్లీకి రాష్ట్ర హోదా**

దిల్లీకి పూర్తి రాష్ట్ర హోదా తీసుకొస్తానని గతంలో కేజ్రీవాల్ ప్రకటించారు. దీన్ని హామీ సాధించడంలో కేజ్రీవాల్ విఫలమయ్యారనే వాదనలు ఉన్నాయి. ఈ హామీ కూడా ఆప్‌ను దెబ్బకొట్టిందని తెలుస్తోంది.

**ఉద్యోగాల కల్పనలో విఫలం**

దేశ రాజధాని దిల్లీలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని గతంలో ఆప్ హామీ ఇచ్చింది. తమకు ఉద్యోగాల కల్పించడంలో ఆప్ సర్కార్ విఫలం అయిందని యువత ఆగ్రహంతో ఉన్నట్లు విశ్లేషణలు వెలువడ్డాయి. ఈ క్రమంలో ఆప్‌ను కాదని బీజేపీవైపునకు వారు మళ్లినట్లు ఫలితాలను బట్టి అర్థమవుతోంది.

## ఎండాకాలం రాక ముందు కరెంటు మంట

(మొదటిపేజీ తరువాయి..)

పరిశ్రమల్లో వినియోగంతో డిమాండులో కొత్త రికార్డులు నమోదవుతున్నట్లు ఆయన వివరించారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ డిస్కం చరిత్రలో తొలిసారి శుక్రవారం 10,130 మెగావాట్ల డిమాండు నమోదైనట్లు ప్రకటించారు.

### ప్రజల ముందు నివేదిక

విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా కొనుగోలు వ్యయమూ పెరుగుతోందని డిస్కంలు ప్రకటించాయి. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)కి సంబంధించి డిస్కంలు సమర్పించిన ఆదాయ అవసరాల నివేదికను ఈఆర్?సీ తాజాగా ప్రజల ముందుపెట్టింది. నివేదికలోని ప్రతిపాదనలపై మార్చి 19న హనుమకొండలో, 21న హైదరాబాద్?లోని ఈఆర్?సీ కార్యాలయంలో బహిరంగ విచారణ ఉంటుందని, అలాగే ప్రజల అభ్యంతరాలు, సూచనలను ఈ నెల 28లోగా పంపాలని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్?సీ) తాజాగా జారీ చేసిన నోటిపికేషన్?లో కోరింది. నివేదికలో డిస్కంలు ఏం చెప్పాయంటేవచ్చే ఏడాది రాష్ట్రానికి మొత్తం 98,319 మిలియన్ యూనిట్ల(మి.యూ.) కరెంటు అవసరం. కానీ 1.23 లక్షల మి.యూ.లు అందుబాటులో ఉంటాయి.రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది(2024-25) సగటున 17% పెరిగింది. పరిశ్రమ(హెచ్‌టీ)ల్లో 24%, ఇళ్లలో 18%, సేద్యంలో 10% చొప్పున సగటున వినియోగం పెరిగింది.మొత్తం 98,319 మి.యూ. కరెంటు కొనుగోలుకు రూ.50,572 కోట్లు అవసరం. అంటే ఒక్కో యూనిట్ కొనుగోలుకు సగటు వ్యయం రూ.5.54 అవుతుంది. కొనుగోలుకే కాకుండా సరఫరా, పంపిణీ, ఇతర వ్యయాలకు మరో రూ.15,277 కోట్లు అవసరం. వీటితో కలిపి వచ్చే ఏడాది మొత్తం రూ.65,849 కోట్ల ఖర్చవుతుంది. అప్పుడు ఒక యూనిట్ కరెంటు సరఫరాకు సగటు వ్యయం(ఏసీఎస్) రూ.7.54 అవుతుంది.ప్రస్తుత ఛార్జీల ప్రకారం రూ.45,698 కోట్లు మాత్రమే ఆదాయంగా సమకూరుతోంది. ఆదాయ, వ్యయాల మధ్య రూ.20,151 కోట్ల అంతరం ఉంటుంది. దీన్ని ప్రభుత్వం రాయితీగా ఇస్తుంది.

## 'ఆ బండ్లు మనవాళ్లవే - వదిలేయండి

(మొదటిపేజీ తరువాయి..)

వారికి, బడా నేతకు మధ్య కమీషన్ విషయంలో వివాదం రావడంతో తవ్వకాలను నిలిపి వేయించారని జోరుగా ప్రచారం జరుగుతోంది.

### పగలే మట్టి తరలింపు

జిల్లా కేంద్రం సమీపంలో గత మూడు రోజుల నుంచి ప్రభుత్వ, పట్టా భూముల్లో పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. పదుల సంఖ్యలో టిప్పర్లలో మట్టిని పట్టపగలే తరలిస్తున్నారు. దీనిపై అధికారులకు సమాచారం ఉన్నా, ఆ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.
అందుబాటులో లేని అధికారి పెట్టుబడి లేకుండా ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తూ ప్రతి నెలా రూ.లక్షలు జేబులో వేసుకుంటున్న అక్రమార్కుల నుంచి క్రమం తప్పకుండా కమీషన్లు అందుతుండటంతో దందాపై ఎవరు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వానికి రావాల్సిన మొత్తం అక్రమార్కుల చేతుల్లోకి వెళ్తోంది. మహబూబ్‌నగర్ జిల్లా మైనింగ్ అధికారి రమణను సంప్రదించేందుకు ప్రయత్నించగా, అందుబాటులోకి రాలేదు.